అంత్యక్రియలకు ఆర్థికసాయం



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలో నర్సింగ్‌తండా గ్రామపంచాయతీలోని ఖీమ్యానాయక్ తండాలో కరంతోట్ చందర్(72) అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5000లు ఆర్థిక సహా యన్ని యువసేన సభ్యుల ద్వారా అంది ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు నాయక్, బీఆర్ఎస్ గ్రామ మాజీ ప్రెసిడెంటు నరసింహా నాయక్, మాజీ వార్డ్ మెంబర్ వెంకట్ నా యక్, లక్ష్మణ్ నాయక్, రాందాస్ నాయక్, శంకర్, వాచ్య రాము, తండా వాసులు, బీఆర్ఎస్ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సెలవుల్లో పిల్లల పట్ల ..
తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ



నవతెలంగాణ - గట్టు

సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కేటీ మల్లేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దసరా పండగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు ప్రకటించిందని, పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ప్రమాదం జరగకుండా ముందస్తుగానే జాగ్రత్తలు పాటించడం మంచిదని ఎస్సై సూచించారు. ఈ సంవత్సరం వర్షాలు అధికంగా కురువడంతో చెరువులు, కుంటలు , బావులు పూర్తిగా నిండిపోయాయని, పిల్లలు సెల్ఫీలు తీసుకోవడానికి జలపాతాల దగ్గరకు, చెరువులు దగ్గరకు, పారుతున్న కాలువల వద్దకు వెళ్లకూడదని హెచ్చరించారు.



ఉపాధి, ఉద్యోగాలపై పోరాడాలి : డీవైఎఫ్ఐ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఉపాధి, ఉద్యోగాలపై డీవైఎఫ్ఐ పోరాడాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి పిలుపునిచ్చారు. బుధవారం అఖిల భారత ప్రజా తంత్ర యువజన సమాఖ్య డీవైఎఫ్ఐ జిల్లా 5 వ మహాసభలు సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ మహాసభలకు ఆనంద్ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ ,యువకులు ఉపాధి ఉద్యోగాల కోసం ప్రభుత్వాలపై పోరాడాలని, ప్రతి ఒక్కరికీ ఉపాధి , ఉద్యోగం ఇవ్వాలనే నినాదంతో డీవైఎఫ్ఐ పోరాడుతుందని , దేశ సమైక్యత , సమగ్రత, ప్రజాస్వామ్య హక్కుల కోసం డీవైఎఫ్ఐ అనేక పోరాటాలు చేసిందన్నారు. దేశ విచ్ఛిన్నతకై ఖాలిస్తాను ఉద్యమానికి వ్యతిరేకంగా పంజాబ్ విచ్ఛిన్నవాదానికి , జమ్మూకాశ్మీర్లో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా డీవైఎఫ్ఐ అనేక త్యాగాలు చేసిందని అన్నారు. ఆ పోరాట స్ఫూర్తితో ప్రతి ఒక్కరికీ ఉద్యోగం, ఉపాధి , పని హక్కుల కోసం ఉధృత ంగా పోరాటాలు చేయా లని పిలుపునిచ్చారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రోడ్డుపైన బజ్జీలు అమ్ముకునే వారు కూడా ఉద్యోగం చేసే వారిని అర్థంలో మోడీ మాట్లాడడం యువతను అవమానపరచడనని అన్నారు. అనంతరం డీవైఎఫ్ఐ జిల్లా కన్వీ నర్‌గా భాను ప్రసాద్, కో కన్వీనర్లుగా ఆనందు, నరేష్, శ్రీను నాయక్, విజ య్, సురేష్, సంతోష్, భగవంతు, రాజు ఎన్నికయ్యారు . కమిటీ సభ్యులుగా పదిమందిని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా కన్వీనర్ భాను ప్రసాద్ మాట్లాడుతూ యువతీ, యువకుల హక్కుల కోసం నిర్వీరామంగా పోరాడుతామని ,దేశ సమైక్యత సమగ్రత కోసం కృషి చేస్తామని కుల మత ప్రాంతాలకు అతీతంగా తమ సంఘం పనిచేస్తుందని యువతీ , యువకులు డీవైఎఫ్ఐలో చేరడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

ఖైదీలు శిక్షకాలంలో సంస్కారం నేర్చుకోవాలి
- డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్, సెషన్స్ జడ్జీ బీ. పాపిరెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఖైదీలు శిక్షకాలంలోనే సంస్కారం, నైపుణ్యం పెంపొందించుకొని జైలు విడిచి వెళ్లిన తర్వాత మంచి ఆలోచనలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవితం గడపాలని డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జీ బీ. పాపి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గాంధీ జయంతి, ఖైదీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర కారాగారంలో గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖైదీలు పరివర్తన చెంది మంచివైపు అడుగులు వేయాలన్నారు. మనిషి పుట్టుకతోనే నేరస్థులు కారని, ఎలాంటి నేరాలు చేయరని ,చుట్టూ పరిస్థితుల ప్రభావం, క్షణికావేశం తో చెడు వైపు పయనించి నేరస్థులుగా మారిపోతారని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ అహింసతోనే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారన్నారు. బ్రిటిష్ కాలంలో కారాగారాలు చాలా దారుణంగా ఉన్నాయన్నారు. గాంధీ స్వాతంత్ర్య పోరాటంలో ఎన్నో సార్లు జైలు కు వెళ్లారని, జైలులో ఉన్న దీన పరిస్థితులు గమనించి ఖైదీలను మనిషిగా చూడాలని, ఖైదీలకు సౌకర్యాలు కల్పించాలని కోరారని అన్నారు. గాంధీ జయంతి అక్టోబర్ 2 న ఖైదీల సంక్షేమ దినంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. నేడు ఖైదీలకు స్వేచ్ఛాయుత వాతావరణంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక జైల్లో ఖైదీలకు పునరావాసం తో పాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున వాటిని సద్వినియోగం పరచుకోవాలన్నారు. మనిషికి ఉండేది ఒకటే జీవితం అని మళ్లీ మళ్లీ నేరాలు చేసే నేరస్థులు సత్ప్రవర్తన తో జైలు జీవితం తర్వాత కుటుంబంతో జీవించాలని కోరారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం లో ఎందరో నాయకులు జైలుకు వెళ్లారని, గాంధీ సిద్ధాంతాలు సత్యం, అహింసాలను ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. ఖైదీలు జైలులో ఉన్నప్పుడు అది శిక్షగా కాకుండా తమలోని ఆలోచనలకు పదును పెట్టి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఇక్కడ చదువుకోవడం లేదా నచ్చిన పని చేయడానికి అవసరమైన కొత్త నైపుణ్యాలు నేర్చు కోవాలని అన్నారు. మీరు ఖైదీలుగా విడుదలై ఏదైనా రంగంలో రాణించడానికి ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని, మంచి జీవితం గడపటానికి జైలు జీవితంలో నేర్చుకున్న నైపుణ్యాలు ,శిక్షణ ఉపయోగించుకోవాలని అన్నారు. ఎస్.పీ.డీ.జానకి మాట్లాడుతూ ఖైదీ లు క్రమ శిక్షణ అలవర్చు కోవాలని అన్నారు. జైలు లో క్షణిక ఆవేశంతో చేసిన నేరాల కారణంగా శిక్ష అనుభవిస్తున్నారని, కొంత మంది మళ్లీ మళ్లీ దొంగతనాలు, దోపిడీలు చేస్తున్నారని అన్నారు. జైలు జీవితం దిద్దుబాటు కు, మార్పునకు కారణం కావాలన్నారు అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అంద చేశారు. అనంతరం పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్ రావు, అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జీ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డీ. ఇందిర, జైలు సూపరింటెండెంట్ , ఏ .వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకలు



మహబూబ్ నగర్ :

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఏర్పడి 26 సంవత్సరాలుగా అనేక పోరాటాలు విజయాలు సాధించిన చరిత్ర అని జిల్లా అధ్యక్షుడు మాణిక్యం రాజు అన్నారు. బుధవారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) ఏర్పడి 26 సంవత్సరాలు పూర్త యిన సందర్భంగా కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవంను బస్టాండ్ ఎన్సిసీ బిల్డింగ్ దగ్గర జెండాను ఎగురవేశారు.. ఈ కార్యక్రమానికి కేవీపీఎస్‌టౌన్ అధ్యక్షులు ఆదివిష్ణు అధ్యక్షత వహించగా. కేవీపీ ఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఎం రాజు, ఎం కురుమయ్య మాట్లాడుతూ కేవీపీఎస్ 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన, లక్ష్యాలతో ఏర్పడిందని అన్నారు. 26 సంవత్సరాల కాలంలో అంటరానితనం, వివక్షతపై అనేక ఆందోళనలు, పోరాటాలు నిర్వహించిందన్నారు. దళితులపై జరుగుతున్న దాడులపై ప్రతిఘటన ఉద్యమాలు నిర్వహించి, బాధితులకు న్యా యం జరిగే వరకూ వారి పచ్చన నిలబడి పని చేసిందన్నారు. ఇటీవల కాలం లో సంక్షేమ ఆశ విద్యార్థుల మె జార్టీ పెంచాలని, కులాంతర వివరాలు చేసు కునే వారికి పది లక్షల ఆర్థిక సహా యం ఇవ్వాలని, పోరాటం నిర్వహిం చిందన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధి తులకు, తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని, ఎస్సీ ఎస్టీలకు ఉచిత కరె ంట్ అమలు చేయాలని ధర్నాలు నిర్వహించిందని అన్నారు. సబ్ ప్లాన్ చట్టం, ఎస్సీ ఎస్టీ కమిషన్, జస్టిస్ పున్నయ్య కమిషన్, ఏర్పాటు పై పోరా టాలు నిర్వహించి విజయాలు సాధించింది అన్నారు. కాబోయే కాలంలో మరిన్ని పోరాటం నిర్వహించడానికి కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ టౌన్ నాయకులు, వేణు, మనోహర్, వెంకటేష్తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దాం

- కలెక్టర్ విజయేందిర బోయి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

సత్యం, అహింస సిద్ధాంతాలను అనుసరిస్తూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు . బుధవారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరం లో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సత్యం, అహింస తన సిద్ధాంతాలుగా, సత్యాగ్రహం ఆయుధంగా బ్రిటిష్ సామ్రాజ్యము ఎదిరించి దేశానికి స్వాతంత్ర్య సముపార్జ చేసిన మహనీయుడు మహాత్మా గాంధీ అని ఆయన సేవలను కొనియాడారు. గాంధీ సిద్ధాంతాలు, పోరాటం ప్రపంచ దేశాలను ప్రభావితం చేసినట్లు తెలిపారు. గాంధీ స్ఫూర్తితో అభివృద్ధి చెందిన అమెరికాలో హక్కుల పోరాటం



చేసిన మార్టిన్ లూథర్,అనేక దేశాల్లో వివక్షతకు వ్యతిరేకంగా చేసిన పోరాటాలు గాంధీ స్ఫూర్తి తో చేసినవేనని అ న్నారు. మహాత్మ గాంధీ హింస అనుసరణీయం కాదని, అహింస, సత్యం సిద్ధాంతాలు పాటిస్తూ గాంధీ ప్రేరణతో సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా ఉద్యమం అనేక పోరాటాలతో ఎందరో త్యాగధనుల త్యాగం ఫలితమే ఈ రోజు మనం స్వాతంత్ర్యం అనుభవిస్తున్నట్లు తెలిపారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యంతో ప్రభుత్వం గ్రామాలే పట్టు కొమ్మలుగా గ్రామ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.గాంధీ కలలు కన్న సిద్ధాంతాలు ఆచరణకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులు కావాలని అన్నారు . ఆయన చూపిన మార్గములో ప్రయాణించి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ గాంధీ సిద్ధాంతాలు, ఆదర్శాలు స్వచ్ఛత,పరిశుభ్రత, స్థానిక స్వపరిపాలన గుర్తు చేస్తూ ప్రభుత్వం గాంధీ స్ఫూర్తితో అనేక కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి పథంలో పయనిస్తున్నట్లు తెలిపారు. అంకితభావం, పట్టుదల, వ్యక్తి గత స్వార్థం లేకుండా ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్ రావు,డీ.ఆర్.డీ. ఓ నర్సింహులు, డీ.పీ. ఓ పార్థ సారథి, డీ.పీ.ఆర్. ఓ శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ఏ.డీ. బాలు, ఎల్.డీ.ఎం భాస్కర్, కలెక్టరేట్ ఏ. ఓ.శంకర్, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడుద్దాం : ఎమ్మెల్యే

మహాత్మాగాంధీజీ అడుగుజాడల్లో నడుద్దామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్రెడ్డి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అశోక్ టాకీస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అహింస ఆయుధంగా సత్యం, ధర్మం , సైన్యంగా స్వాతంత్ర పోరాటానికి దిక్సూచి మహాత్ముడు అని అన్నారు. గాంధీజీ జీవనమే జాతికి సందేశమని అన్నారు. ప్రతి ఒక్కరూ విద్య, వైద్యం, మెరుగైన జీవనాన్ని పొందినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్లని ఆనాడే మహాత్ముడు సూచించారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఎంఎఫ్ సీ చైర్మన్ ఒబే దుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ చైర్మన్ బెక్కరి అనిత, వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మీడియాసెల్ కన్వీనర్ సిజే బెనహర్. నాయకులు చంద్రకుమార్ గౌడ్, ఎస్పీ. వెంకటేశ్, సిరాజ్ ఖాద్రి, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలీ, షా ఫైసల్, అవేజ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కాంగ్రెస్ కార్యాలయంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి నిర్వహించారు వారి చిత్రపటాలకు ఎమ్మెల్యే తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నవతెలంగాణ - జడ్చర్ల

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బూర్గుపల్లి గ్రామంలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ మాట్లాడు తూ స్వతంత్ర్య పోరాటంలో అహింస మార్గంగాప్రజలలో స్వాతంత్ర కాంక్ష రగిలించి స్వతంత్ర పోరా టంలో దేశ ప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చి శాంతి యుత నిరసనలతో ఆంగ్లేయుల పాలనకు చరమగీతం పాడిన మహనీయుడు మహాత్మా గాంధీజీ అని ఆయన సేవలను కొనియాడారు. గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, కిషోర్ కుమార్, శంకర్, రామ స్వామి, యాకోబు, నాగులు, రామ స్వామి, విష్ణుమూర్తి, మల్లేష్, శ్రీకాంత్, చెన్నయ్య రాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ, పీజీ కళాశాలలో..

జాతిపిత మహాత్మాగాంధీ 155 వ జన్మదినాన్ని స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని కొత్త కేశవులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. సుకన్య మాట్లాడుతూ మహాత్ముని జీవితం మనకందరికీ ఆదర్శ మని, ఆయన చూపిన అహింసా మార్గం స్వాతంత్ర్యం సిద్ధించుటలో ప్రముఖ పాత్ర పోషించిందని, పదవి కోరని మహామనిషి మహాత్మాగాంధీ అని ఆయన సేవలను కొనియాడారు. మహాత్ముని జన్మదినం జరుపుకోవడం అదృష్టమన్నారు. కళాశాలలో మూడు సంవత్సరాల క్రితం మహాత్ముని విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వాసవీ క్లబ్ సభ్యు లను అభినందించారు. ముందుగా కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ 3ప్రోగ్రాం ఆఫీసర్ డా. సదాశి వయ్య ఆధ్వర్యంలో వాలంటీర్ లు విగ్రహాన్ని శుభ్రం చేసి పూలతో చక్కగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. నర్మద, అధ్యాపకులు డా. ఇన్నారెడ్డి, డా. సదాశివయ్య డా. మాధురి, డా. నాగలక్ష్మి, జయలీల, నరసిం హారావు, విక్రమ్, వెంకటేశ్వర్లు, అధ్యాపకేతర బృందం మరియు వాసవీ క్లబ్ సభ్యు లు కండే కృష్ణ, మెడిశెట్టి రామకృష్ణ, ప్రవీణ్, జయకృష్ణ, రాధాకృష్ణ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

గాంధీ జయంతి సందర్భంగా జడ్చర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు, బ్రెడ్ లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో అధ్యక్షుడు లయన్ కైలాష్, కాల్వరాంరెడ్డి, బాద్మి రవిశంకర్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలకేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రాజాపూర్ గ్రామపంచాయతీలోని గాంధీ విగ్రహానికి గ్రామ కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, గ్రామంలోని కార్యకర్తలు కలిసి



పూలమాలలు వేసి ఘనంగా గాంధీ జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ సేవలను స్మరించుకుంటూ, ఆయన చూయించిన సత్యం, అహింస మార్గాలపై మాట్లాడారు. గాంధీ ఆశయాలను కొనసా గించాలని గ్రామ కార్యదర్శి అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాంధీ త్యాగం, సమానత్వం, సమా జానికి ఆయన అందించిన సేవలను ప్రస్తావిస్తూ, గాంధీ ఆశ యాలు ప్రతి ఒక్కరి జీవితంలో అవలంబనీయమని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, నాయకులు గాం ధీజీ చూపించిన మార్గంలో నడిచి సమాజంలో శాంతి, సామ రస్యం, న్యా యం స్థాపించేందుకు కృషి చేయాలన్న సందే శాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పలు వురు ప్రముఖులు, కాంగ్రెస్‌కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు..

పంచాయతీ కార్మికులకు సన్మానం..

రాజాపూర్ మండలం కల్లెపల్లి గ్రామంలో ఈ రోజు గ్రామ పంచాయితీ కార్మికుల సేవ లను గుర్తిస్తూ వారికి కాంగ్రెస్ నాయకులు భరత్ కుమార్ రెడ్డి సన్మానించారు. ఈ



కార్యక్రమంలో పంచాయితీ సెక్రె టరీ, అంగన్వాడీ స్టాఫ్, హాస్పిటల్ స్టాఫ్ ,గ్రామస్తులు పాల్గొన్నారు .

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్య లయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి పూల మాలాలు వేసి నివాళులర్పించారు.అలాగే వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామకార్యదర్శులు, పెద్దలు మహాత్మా గాంధీ జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మామిడి గుట్ట శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుకేఎస్ఆర్ వెంకట్ రెడ్డి. హర్సింగ్ నాయక్, వెంకట్‌నాయక్ మండల ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు పొట్లపల్లి యాదయ్య, ఎస్టీ అధ్యక్షులు భద్రు నాయక్, మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫిక్, కుర్వ శ్రీను, బుజ్యా నాయక్, ఖలీ ల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - మిడ్జిల్

ప్రతి ఒక్కరూ గాంధీని ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో పాటు అన్ని గ్రామ పంచా యతీల గాంధీ చిత్రపటాలకు పూలమాలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సత్యం ,అహింస వస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన ఘనత గాంధీకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు , సత్యం గుప్తా, విజయ్, సాయిలు, బాలయ్య, రాములు, వెంకటయ్య, రాజేశ్వర్ ,తిరుపతి, వెంకట శివప్రసాద్ ,బాబా, ఆర్యవైశ్యులు వివిధ ప్రజా సంఘాల నాయకులు , రాజకీయ నాయకులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - నవాబ్‌పేట

జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారికంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధించిన అధికారులు మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కార్యా లయం, నవాబ్ పేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీఓ బద్రు నాయక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫిక్ పోలీసు స్టేషన్లో ఎస్సై విక్రమ్ వివిధ గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన గాంధీజీ తో పాటు ఎందరో మహనీయులను స్మరిస్తూ వారి ఆశయాలను కొనసాగిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు, యువత తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం..

మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో గాంధీ జయంతి సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు యువత గ్రామ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలలో పనిచేసే పారిశుధ్య కార్మికులను మల్టిపర్పస్ వర్కర్లను శాలువా కప్పి పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు .. ఈ సన్మానాలు సత్కారాలు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవాబ్ పేట పంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్, లింగంపల్లి కార్యదర్శి గోపాల్ నాయక్ , కారోబార్ లక్ష్మయ్య, నాయకులు కోట్ల రాజేష్,పుట్టి ఆంజనేయులు, శ్రీనివాస్ , వెంకట్ , మణికంఠ , సిబ్బంది నర్సింహులు , రమేష్ , కృష్ణ తదితరులు పాల్గొన్నారు.











అవినీతి అక్రమాలపై నివేధిక ఇవ్వండి

• మున్సిపల్ కమిషనర్‌కు కాంగ్రెస్ నాయకుల వినతి



నవతెలంగాణ-ఆత్మకూర్

ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశం మేరకు మున్సిపాలిటీలు జరిగిన అవినీతి అక్రమాలు, 10 శాతం భూమి పై సమగ్ర నివేదిక ఇవ్వాలంటూ మంగళవారం కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కమిషనర్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీలో వివిధ సర్వే నెంబర్లు, వివిధ ప్రాంతాల్లో 10 శాతం భూముల్లో అక్రమాలపై నివేదిక ఇవ్వాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మనివర్ధన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంగాధర్, అక్షర స్కూల్ అధినేత నాగేష్, శ్రీకాంత్, వంశీ, గణేష్, రామకృష్ణ, కృష్ణకాంత్, ఎండీ.షంషేర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-మదనాపురం



మదనాపురం మండలం అజ్జకోలు గ్రామంలో బుధవారం కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్‌జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌రాములు నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ కేవీపీఎస్ ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన, అంటరా నితనం, కుల వివక్షతకు వ్యతిరేకంగా చారిత్రక అవసరంగా ఏర్పడిం దన్నారు. దళితులపై జరిగే దాడులకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఆర్డీ జిల్లా నాయకులు వెంకటేష్, చెన్నయ్య, మనివర్ధన్, చిరంజీవి, మాసన్న మిద్దె కురుమూర్తి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి

• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ



సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

నవతెలంగాణ-వీపనగండ్ల

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో మంగళవారం రాత్రి సీపీఎం గ్రామ జనరల్ బాడీ సమావేశం ఎం.కృష్ణయ్య ఇంటివద్ద వి.కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జాన్‌వెస్లీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్యలను అధ్యయనం చేసి, ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం వ్యతిరేక, ఉన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ మాట్లాడుతూ రైతుల రుణమాఫీ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక్షలు పెట్టి నిర్లక్ష్యం చేస్తుందన్నారు. దీంతో రైతులు పంట రుణాలు మాఫీ కాక ప్రైవేట్ వ్యాపారుల వద్ద వడ్డీలకు డబ్బులు తెచ్చుకొని రైతులు పంటలు సాగు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. ప్రజా వ్యతిరేక విధానా లపై నిర్వహించే పోరాటాలకు గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేసి పోరాటాలకు సిద్ధం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం సీపీఎం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కార్యదర్శిగా బాలగౌడ్, కమిటీ సభ్యులుగా ఎం.కృష్ణయ్య, వి.కృష్ణయ్య నాగరాజు, ఎం.వెంకటస్వామి, తిరుపతయ్య వెంకటమ్మ, భూమేశ్వరమ్మ, ఓమేశ్వరమ్మ, ఆహ్వానితులుగా పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్ర మంలో సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎం.కృష్ణయ్య, మండల కమిటీ సభ్యుడు వి.కృష్ణయ్య, నాగరాజు గ్రామ కార్యదర్శి బాలగౌడ్, నాయకులు ఎం.వెంకటస్వామి, తిరుపతయ్య, రంగస్వామి, రామ కృష్ణ, ఓమేశ్వరమ్మ, చిట్టెమ్మ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

తెలంగాణ -పాన్‌గల్

పెండింగ్ బిల్లులు చెల్లించాలని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మాజీ సర్పంచుల సంఘం గౌరవాధ్యక్షుడు ఎం.బాల్యానాయక్, మాజీ సర్పంచ్ శాంతమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామ సభలో సమస్యలను పరిష్కరించాలని వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం జరిగిన గ్రామ సభలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని గ్రామ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని గ్రామ సభలో ఏకగ్రీవ తీర్మానం చేసి గ్రామ కార్యదర్శులకు మాజీ సర్పంచులు స్పెషల్ అధికారులు, గ్రామ కార్యదర్శులకు అందజేశారు.

పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లి తండాలో బుధవారం గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు 15 రోజులు జరిగిన స్వచ్ఛత సేవ కార్యక్రమం పని తీరుపై సమీక్ష నిర్వహించి పరిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శాంతమ్మ, మహిళా సంఘం అధ్యక్షురాలు చిట్టెమ్మ, గ్రామ కార్యదర్శి కురుమన్న, ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ సునీత, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్యానాయక్, ఉపాధి సిబ్బంది సోముల నాయక్, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహకారం



నగదు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ -పెబ్బేరు

మండలంలోని తోమాలపల్లె గ్రామానికి చెందిన గుడిసె మైసమ్మ రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మెఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మృతురాలి దహన సంస్కారాల కోసం రూ.5 వేల ఆర్థిక సాయం చేశారు. స్థానిక నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే ప్రకటించిన నగదును అందజేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ ఎస్.సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రామన్‌గౌడ్, కే.రాముడు, మహాదేవుడు, రమేష్, అశోక్, బక్కన్న, శీను, శివ తదితరులు ఉన్నారు.

బావిలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్



రాజు (ఫైల్)

బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన అమరచింత పట్టణ సమీపంలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అమరచింతకు చెందిన రాజు(40) మూడు రోజుల క్రితం ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. దీంతో కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. కాగా బుధవారం ఉదయం గ్రామ సమీపంలోని బావిలో రాజు మృత దేహాన్ని చూసిన గ్రామస్తులు కుటుంబ సభ్యులకు సూచించచడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆత్మకూర్ ప్రభు త్వాస్పత్రికి తరలించారు. కాగా మృతుడి భార్య గతంలోనే చని పోయిందని ఇద్దరు పిల్లలు ఉండగా వాళ్ల హైదరాబాదులో ఉన్నట్లు బంధువులు తెలిపా రు. మృతుడి అక్క చెన్నమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

గాంధీజీ మార్గం ఆచరణీయం

• ఆయన కలలుగన్న స్వచ్ఛభారత్ కోసం కృషి చేయాలి
• జయంతి వేడకలో కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ఆయుధాలతో సాధించలేనిది అహింసతో సాధించిన గాంధీజీ మార్గం అన్నివేళలా ఆచరణీయమని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో గాంధీజీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న స్వచ్ఛభారత్‌ను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామస్థాయిలో సమాజం ఆర్థికంగా, వ్యవసాయకంగా, విద్య, వైద్య రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆశించిన గాంధీజీ కన్న కలలు సహకారం అవుతున్నాయన్నారు. ప్రశ్నించేందుకు భయపడే ఆనాటి సమాజంలో అందరినీ ఒక తాటిపైకి తీసుకొచ్చి అహింసామార్గంలో నడిపించి బ్రిటీష్ వారిలో వణుకు పుట్టిం చి స్వాతంత్ర్యం సాధించారన్నారు. అనంతరం డాక్టర్ కే.వి.ఆర్ వీరయ్య మహాత్మ గాంధీ పై రచించిన ఆత్మకథ లేక సత్యశోధన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో...

జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్, కార్యాలయ సిబ్బంది గాంధీజీ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ సూచించిన శాంతి, అహింస, సత్యం మార్గంలో ముందుకు సాగాలన్నారు. ఆయన సన్మార్గంలో ప్రయాణిస్తూ నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్ల ఆయన కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తమయ్యాయని ఆయన అన్నారు స్వాతంత్రం కోసం గాంధీజీ చేసిన సేవలు మరువలేనివని. భారతావానికి స్వేచ్ఛ స్వతంత్రం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి అహింసా మార్గం భారతీయులకే కాదు యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందని ఆయన అన్నారు. దేశాభివృద్ధి కోసం నిస్వార్ధంగా మన మందరం సేవలు అందించాలని ఆయన ఆశయాల సాధన కు మనమందరం కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ కృష్ణకిషోర్, ఆర్ఐ శ్రీనివాసులు, అప్పలనాయుడు, శివకుమార్, నరేష్ జిల్లా పోలీస్ కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల అడుగుజాడల్లో పయనిద్దాం

పెబ్బేరు: మహనీయుల అడుగుజాడల్లో పయనిద్దామని కాంగ్రెస్ నాయకులు యువతకు పిలుపు నిచ్చారు. బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, దేశ 2వ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్బగా స్థానిక సుభాష్ చౌరస్తాలో లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటం, 9వ వార్డ్‌లో గల గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ 2వ ప్రధానిగా శాస్త్రి విలువలతో కూడిన రాజకీయాలకు నాంది పలికారని, జై జవాన్, జై కిసాన్, నినాదాంతో దేశ పౌరులను ఉత్తేజపరిచారన్నారు. గాంధీజీ అహింస మార్గాన దేశానికి స్వతంత్రం సిద్ధింప చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంక టేసాగర్, నాయకులు సురేందర్‌గౌడ్, రంజిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూర్: ఆత్మకూరు పట్టణంలో మంగళవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌక్‌లోని ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి, కమిషనర్ నాగరాజు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లో...

ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఐ శివకుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో గాంధీజీ ప్రముఖ పాత్ర పోషించారన్నారు. శాంతి, అహింస మార్గంలో దేశానికి స్వాతంత్య్రం సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేందర్, ఏఎస్సై బీచుపల్లి, రోశన్న, హెడ్ కానిస్టేబుల్ మునిశ్వర్‌రెడ్డి, క్రాంతి, బాలు, తదితరులు పాల్గొన్నారు.

అమరచింత పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్‌లోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, 9వ వార్డు కౌన్సిలర్ రాజశేఖరరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్రకాశం, వెంకటయ్య, రాజేష్‌గౌడ్, బాలరాజు, దేవరాజు, అంజి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

మదనాపురంలో..

మదనాపురం: మండల కేంద్రంతో పాటు అజ్జకోలు, దుప్పల్లి, కర్వేన, దంతనూర్ తదితర గ్రామాల్లో బుధవారం మహాత్మా గాంధీ జయంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాపూజీని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన చూపిన శాంతి, అహింస మార్గాల్లో నడవాలని సూచించారు. అనంతరం గ్రామ సభలు నిర్వహించి అభివృద్ధి అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఆయా పార్టీల మండల అధ్యక్షులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో నివాళులర్పిస్తున్న నాయకులు



మదనాపురంలో నివాళులర్పిస్తున్న నాయకులు



గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి



గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్



పెబ్బేరులో లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్సై పోలీసు సిబ్బంది

సమాజంలో మూడనమ్మకాలను పారద్రోలాలి

• మండల విద్యాధికారి శ్రీనివాసులు

నవతెలంగాణ- పాన్‌గల్

సమాజంలో పాతుకుపోతున్న మూఢనమ్మకాలను పారద్రోలాలని మండల విద్యాధికారి శ్రీనివాసులు అన్నారు. పాన్‌గల్ మండలం పరిధిలోని తెల్లరాళ్లపల్లి గ్రామంలోని లిటిల్‌స్టార్ ఉన్నత పాఠశాలలో బుధవారం బతుకమ్మ, దసరా సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి కోలాటం వేస్తూ ఆటా పాటలతో అలరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసులు

అనంతరం దసరా సంబురాలను ఎంతఃవో ప్రారంభించి మాట్లాడుతూ నేడు సమాజంలో సైన్స్ ఎంతో అభివృద్ధి చెందుతున్నా కూడా మూఢ నమ్మకాలు పెరిగి పోతున్నాయన్నారు. ఈ మూఢనమ్మకాలను పారద్రోలి సైన్స్ అభివృద్ధి చెందేటట్లు విద్యార్థులు పాత్ర ఉండాలని సూచించారు. శాస్త్రీయ పద్ధతిలో విద్యను అందించి సమాజంలో మారుతున్న పరిస్థితిని అనుకూలంగా సమాజం అభివృద్ధి అయినప్పుడే ఈ మూఢ విశ్వాసాలు పోతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అసోసియేషన్ నాయకులు పురుషోత్తం, పాఠశాల కరస్పాండెంట్ రామాంజ నేయులు, ప్రిన్సిపాల్ శేఖర్ యాదవ్, ఉపాధ్యాయులు, గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.







ఎస్సైని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- వీపనగండ్ల

వీపనగండ్ల పోలీస్ స్టేషన్లో మంగళవారం రాత్రి ఎస్సై రాణిని బీఆర్ఎస్ మండల నాయకులు ఎండీ.సర్దార్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎస్సైని సన్మానిస్తున్న నాయకులు

డీఎస్సీ ర్యాంకర్‌కు సన్మానం



భాగ్యలక్ష్మిని సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్

నవతెలంగాణ -పెబ్బేరు

ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో పెబ్బేరు పట్టణానికి చెందిన పి. ఆంజనేయులు కుమార్తె పి.భాగ్యలక్ష్మి జిల్లా 12వ ర్యాంక్ సాధించింది. విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి బుధవారం భాగ్యలక్ష్మిని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఅప్షన్ సభ్యుడు ఎండీ.ముస్తాక్, జానకి రాములు, ఖాజా, వేంకటేశ్వర్లు, బాలరాజు, నిజం, రాజగౌడ్, విజయ్‌కుమార్, మైబూబ్, కృష్ణకుమార్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీలో ఆత్మకూరువాసి ప్రతిభ

నవతెలంగాణ-ఆత్మకూర్



ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన బట్టల వ్యాపారి ఖాజాపీర్ కుమారుడు మహమ్మద్ పాషా డీఎస్సీ స్కూల్ అసిస్టెంట్ మ్యాథమెటిక్స్‌లో 73.93 మార్కులు సాధించి జిల్లాలో మొదటి ర్యాంక్ సాధించాడు. దీంతో పలువురు పట్టణవాసులు మహమ్మద్ పాషను అభినందించారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం అక్టోబర్ 03, 2024 www.navatelangana.com

సుదర్శన్ రావు ఆదర్శనీయుడు : ఎమ్మెల్యే

- సుదర్శన్ రావు స్మృతి సంచిక ఆవిష్కరణ



నవతెలంగాణ-కందనూలు

స్వాతంత్ర్య సమర యోధుడు పెంటమరాజు సుదర్శన్ రావు జీవితం ఆదర్శనీయమని, ఆయన మార్గంలో మనమంతా ప్రయాణం చేసి సమ సమాజ మార్పు కోసం కృషిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్లో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత పరిశోధకులు హెచ్.రమేష్ బాబు సంపాదకత్వంలో స్వాతంత్ర్య సమరయోధుడు సుదర్శన్ రావు మన గాంధీ స్మారక సంచికను ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ప్రముఖ గాంధేయవాది జీవి.సుబ్బా రావు సభా అధ్యక్షత వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెంటమ రాజు సుదర్శన్ రావు స్వాతంత్ర్య సమరయోధులుగా, జాతీయోన్నత పాఠశాల కార్యదర్శిగా, శ్రీపురం గ్రామ సర్పంచిగా, మార్కెట్ కమిటీ తొలిచైర్మన్‌గా, హరిజన సేవా అధ్యక్షులుగా, కులనిర్మూలన వాదిగా, సామాజిక సంఘ సంస్కర్త గా ఆచరించి చేసిన వివిధ సేవలు ఆదర్శనీయమన్నారు. ఆయన త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలనీ ఆయన మార్గంలో మనం ప్రయాణించాలని సాంఘిక దురాచార నిర్మూలనకు పాఠశాల ఏర్పాటు బడుగుబలహీనవర్గాల విద్యాభివృద్ధి కోసం ఆయన అనుసరించిన మార్గం ఆచరణీయమైనదన్నారు. ఆయన చూపిన మార్గంలో ఆచరించడానికి తాను ప్రయత్నిస్తానన్నారు. అందరికీ ఆదర్శమైన మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్రనాథ్ కూడా మా తండ్రి దామోదర్ రెడ్డికి, నాకు కూడా వీరందరూ ఆదర్శనీయులేనన్నారు. ఈ స్మారక సంచికను తెచ్చిన నిర్వాహకులకు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు హకీం మురళి, పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు రాఘవాచారి, పి.అబ్దుల్లా ఖాన్, వార్డన్ చెన్నయ్య జెట్టిధర్మరాజు, వంకేశ్వరం నిరంజన్, రాంచెందర్ రావు, ఐద్వా నాయకూరాలు కందికొండ గీతమ్మ, చింతలపల్లి భాస్కర్ రావు, శరత్ బాపూజీ, పుస్తక సమీక్షకులు పి.వహీద్ ఖాన్. కుటుంబ సభ్యులు పార్థసారధి గోపికృష్ణ, అరుణ, రేణుక, సమన్వయ కర్త వనపట్ల సుబ్బయ్య, కందికొండ మోహన్, ఎదిరెపల్లి కాశన్న, ముచ్చర్ల దినకర్, కల్వకోల్ మద్దిలేటి, మహ్మద్ ఖాజ, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలలో.. మౌలిక వసతులు కల్పించాలని వినతి



నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతులను కల్పించాలని కోరుతూ బుధవారం అంగన్వాడీ ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ 2024 కార్యక్రమంలో భాగంగా గ్రామసభకు హాజరైన వారు మాట్లాడుతూ జీపీడీపీ ప్రణాళికలో భాగంగా తెలకపల్లిలో 5 అంగన్వాడీ సెంటర్లు ఉండగా, ఇందులో రెండు ప్రభుత్వ భవనాలు ఉన్నాయని 1 కేంద్రం ప్రాథమిక పాఠశాల కాంప్లెక్స్‌లో ఉందని, మిగతా రెండు అంగన్వాడీ సెంటర్లకు సొంత భవనాలు లేవని, అద్దె భవనాలకు ప్రభుత్వం నామమాత్రంగా 500 రూపాయలు ఇస్తుందన్నారు. ప్రస్తుతం తయారు చేసే జీపీడీపీలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ భవనాల దగ్గర మరుగుదొడ్లు, కాంపౌండ్‌లు నిర్మించాలని, అద్దె భవనాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. అనంతరం గ్రామపంచాయతీ ప్రాంగణంలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు లక్ష్మమ్మ విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు డి.చంద్రకళ, అక్తర్, రాధ, రామచంద్రమ్మ, వీబీకేలు పరహత్ బేగం, నీలమ్మ, విజయ, సృజన తదితరులు పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత.. కేసు నమోదు



నవతెలంగాణ-తెలకపల్లి

అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం దుందుభి వాగు దాసర్లపల్లి గ్రామం నుంచి మండల పరిధిలోని రాకొండ గ్రామం మీదుగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో వెంటనే వెళ్లి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బుధవారం తెలిపారు.

ప్రజల తీర్పును గౌరవించాలి : ఎమ్మెల్యే

- నన్ను అడ్డుకునే సత్తా మాజీ ఎమ్మెల్యేకు లేదు



నవతెలంగాణ-కందనులు

నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే ప్రజల తీర్పును తట్టుకోలేక ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తున్నారని రాజకీయ నాయకుడిగా ప్రజలు తీర్పును గౌరవించాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో 24వ వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ సమయం వచ్చినప్పుడు మాజీ ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలను ఆధారాలతో సహా బహిర్గతం చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే ఎంత మందిని తరలించిన తమను అడ్డుకునే సత్తా ఆయనకు లేదని హెచ్చరించారు.

మహాత్మా మన్నించు..

తిమ్మాజిపేట : అహింసను ఆయుధంగా చేసుకుని స్వతంత్ర్యం తెచ్చిన మహాత్ముడి జయంతి సందర్భంగా ప్రభుత్వం జంతువధ, మద్యం విక్రయాలను నిషేధించింది. అక్టోబర్ 2 అనగానే చాలా మంది మహాత్మా గాంధీ జయంతి కంటే మద్యం, మాంసం విక్రయాలు ఉండవనేది అందరికీ తెలుసు.. కానీ మండల కేంద్రంలో కొందరు స్థానికులు తిలోదకాలిచ్చారు. మండల కేంద్రానికి చెందిన వ్యాపారులు జీవులను వధించి మటన్, చికెన్ విక్రయాలు జరిపినట్లు స్థానికుల ద్వారా తెలిసింది..? మటన్, చికెన్ విక్రయాలు జరిపిన ఎవరు కూడా పట్టించుకోవడం శోచనీయం.

ఘనంగా బతుకమ్మ సంబరాలు



తిమ్మాజిపేట : మండలంలోని అప్పాజీపల్లిలో బుధవారం మహిళలు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల పూలతో శిఖరంగా పేర్చి ఆపైన గౌరమ్మను ఉంచి మహిళలంతా కలిసి ఆనందంగా సంప్రదాయ పాటలతో బతుకమ్మలను వేశారు. అనంతరం సమీపంలో ఉన్న చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు తిరుపతమ్మ, మంజులవాణి, రామచంద్రారెడ్డి, రాందేవ్ రెడ్డి, జల్లి రమేష్, శేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పాపయ్య తదితరులు ఉన్నారు.

అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

నవతెలంగాణ-అచ్చంపేట



మండల పరిధిలోని దుబ్బ తండా గ్రామానికి చెందిన మూడవత్ సిరి ప్రభాకర్ పురిటి నొప్పులతో బాధపడుతూ అంబు లెన్స్ సిబ్బందికి ఫోన్‌లో సమాచారం అందజేశారు. గ్రామానికి వెళ్లి అంబులెన్స్‌లో తీసుకొని వెళ్తుండగా మార్గ మధ్యలో సాధారనణ ప్రసవం అయ్యింది. మగ బిడ్డకు జన్మనిచ్చింది. 108 సిబ్బంది పైలట్ శ్యామ్ రాజు, ఈఎంటి ఆంజనేయులు, ఈఆర్‌సీపీ డాక్టర్ మనీష్ సూచనల మేరకు అంబులెన్స్‌లో సాధారణ ప్రసవం చేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రిలో అడ్మిషన్ చేశారు. తల్లిదండ్రులు 108 సిబ్బందిని అభినందించారు. సమాచారం తెలుసుకున్న జిల్లా మేనేజర్ బోయిని శ్రీను, పైలట్ శ్యామ్ రాజు, ఈఎంటి ఆంజనేయులును అభినందించారు.

అందరికీ ఆదర్శం గాంధీజీ

- ఎమ్మెల్యే, కలెక్టర్

నవతెలంగాణ-కందనూలు

జాతిపిత మహాత్మాగాంధీ అందరికీ ఆదర్శనీయమని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీ పాత్ర మరువలేనిదన్నారు. గాంధీజీ సత్యం, అహింస మార్గమే నేటికి ఆదర్శం, అహింసను ఆయుధంగా చేసుకుని ఎన్నో ఉద్యమాల ద్వారా దేశ ప్రజలను స్వాతంత్ర్యం కోసం ముందుకు నడిపిన మహనీయుడని కొనియాడారు. ప్రతి ఒక్కరికి గాంధీజీ కలలు కన్న ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ కల్పనా, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, కౌన్సిలర్లు బాబురావు, సునీందర్, నిజాముద్దీన్, పద్మ, ప్రముఖులు భూదానం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయంలో జాతిపిత గాంధీజీ, మాజీ ప్రధాని లాల్ బహద్దూర్ శాస్త్రి జయంతిలను పురస్కరించుకుని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం సర్వేపల్లి రాధా క్రిష్ణ భవన్‌లో వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల బాధ్యులు యుగంధర్ రెడ్డి, జిల్లా కోశాధికారి వెంకటశెట్టి పాండురంగయ్య, నర్సయ్య, పాండు, ప్రభాకర్, బాలస్వామి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ రూరల్ : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ గైక్వాడ్ వైభవ రఘునాథ్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వర్, డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కనకయ్య, ఆర్ఐ జగన్, ఆర్ఎస్ఐ గౌస్ పాషా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రం, పరిసర గ్రామాలలో మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, సంబంధిత మండల, గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, వివిధ పార్టీల మహిళా నాయకులు, అంగన్వాడీ టీచర్లు, వీబీకేలు పాల్గొన్నారు.

బిజినపల్లి : మండలంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంధం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ పుప్పాల శ్రీనివాస్ గౌడ్, సూరంపల్లి శివకుమార్, శివ గణేష్, మేడిశెట్టి రమేష్, లగిశెట్టి ప్రవీణ్, హరీష్, పరుచూరి సుబ్రహ్మణ్యం, గుబ్బ రాములు, కరుణాకర్, కొత్త బాలరాజ్, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

వంగూరు : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భాగ్యలక్ష్మి, ఎంపీడీవో విజయ్ భాస్కర్, ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్, పంచాయతీ కార్యదర్శి రమేష్, సురేష్, నరసింహ, శ్రీనివాస్, ఎన్.లింగయ్య, కృష్ణయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ : మండల కేంద్రంలోని శ్రీ వేంకట బాల్ రామయ్య ఉన్నత పాఠశాల ఆవరణలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గాంధీ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సామల బాల్‌రాజు, ప్రిన్సిపాల్ జార్జ్, వైస్ ప్రిన్సిపాల్ రామ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం, గ్రామపంచాయతీ కార్యాలయాలలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటాని నుంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణయ్య, ఎంఆర్ఐ రవికుమార్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్‌లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రామన్‌గౌడ్, ఎంపీ డీవో దేవేందర్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ నాయకులు కోట్ల సురేందర్ తదితరులున్నారు.


కందనూలు..


నాగర్‌కర్నూల్ రూరల్..


కొల్లాపూర్ రూరల్..


పెంట్లవెల్లి..


తిమ్మాజిపేట..


ఊరుకొండ..


తెలకపల్లి..


బిజినపల్లి..


వంగూరు..

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-పెంట్లవెల్లి





పెంట్లవెల్లి సహకార సొసైటీలో ఉన్న 499 మంది రైతులకు రుణమాఫీ కాకపోవడం దుర్మార్గమైన చర్య అని, వారందరికీ రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. బుధవారం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎస్.హనుమంతు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఆర్భాటంగా చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో 50శాతం మంది రైతులకు రుణమాఫీ చేసి మాటలే తప్ప ఆచరణలో అమలుకు వచ్చేసరికి అనేక కొరీలు పెట్టి కాలయాపన చేయడం సరికాదన్నారు. అదే విధంగా ఖరీఫ్ సీజన్‌లో వేసే రైతు భరోసాను రబీ సీజన్ ప్రారంభమైన కూడా రైతు ఖాతాలో రైతు భరోసా జమ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేసి, రైతుల ఖాతాలో రైతు భరోసాను జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, జిల్లా నాయకులు డి.ఈశ్వర్, మండల నాయకులు ఎల్ల గౌడ్, బి.శ్రీనివాసులు, తిమ్మస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ.15వేలు అన్నమాట నేటికీ అమలు కాకపోవడంతో రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నారు. ఇప్పటికే రైతులు తమ పంట పొలాల్లో విత్తనాలు వితుకునే సమయం అయిన ఇంకా పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తూ కాలం ముందుకు వెళ్తుండడంతో రైతులు దళారుల తో రుణాలు తీసుకొని విత్తనాలు కొనుకోలు చేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనువాసులు, మండల కార్యదర్శి పి.నరసింహ, మండల నాయకులు వెంకటమ్మ, మాలిక్, పి.రవి, వి.రవి పాల్గొన్నారు.

సామాజిక హక్కుల కోసం కేవీపీఎస్ నిర్విరామ పోరాటం

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న

నవతెలంగాణ-కందనూలు





సామాజిక హక్కుల కోసం కేవీపీఎస్ నిర్విరామ పోరాటం చేస్తుందని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 26వ ఆవిర్భావం దినోత్సవాన్ని ఎస్సీ కాంప్లెక్స్ దగ్గర సంగం జిల్లా నాయకులు బక్క కృష్ణ కేవీపీఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలు వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు. 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం అంటరానితనం కుల వివక్షకు వ్యతిరేకంగా ఒక చారిత్రక వసరంగా కేవీపీఎస్ ఏర్పడిందన్నారు. దళితులపై జరుగుతున్న దాడులకు అరికట్టేందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలుకై పోరాడుతున్నామన్నారు. స్వాతంత్రం వచ్చి 77ఏళ్లు దాటిన నేటికీ గ్రామాల్లో, పట్టణాల్లో కుల వివక్ష విలాయ తాండవమాడుతుందన్నారు. వీటిని అరికట్టాల్సిన పోలీసులు, ప్రభుత్వాలు పట్టిం చుకోకపోవడం వల్ల ఇంకా దళితులపై దాడులు కొనసాగుతున్నాయని విమర్శించారు. 2004 నుండి 2013 వరకు దాదాపు పదేళ్లు దళిత, గిరిజన జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు కేటాయించాలని చట్టం చేయాలని కేవీపీఎస్ అనేక సంఘాలు కలుపుకొని పోరాడి 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం సాధించిందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో దళితులపైన జరిగిన దాడులు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి బాధితుల పక్షాన నిలబడిందన్నారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని అనేక పోరాటాలు, సర్వేలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అనుమగల సత్యనారాయణ, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంగారయ్య, సూర్యనారాయణ, ప్రణయ్, యాదగిరి, వెంకట్ రెడ్డి, వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు కుట్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఎస్.హనుమంతు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు సురేష్, ప్రశాంత్, బి రాజు, రామ్ చరణ్, నరసింహ, అమ్ములమ్మ, చందు, బాలస్వామి తదితరులున్నారు.

'పంచాయతీ కార్యదర్శి పరిధిలోని సమస్యలు పరిష్కారించాలి'



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

మండల పరిధిలోని ముక్కిడిగుండం గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామపంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ అధ్యక్షతన గ్రామసభ నిర్వహిచారు. ఈ సందర్భంగా గ్రామసభలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలు గ్రామపంచాయతీ కార్యదర్శి పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, గ్రామంలో పురవీధుల గుండా గ్రామపంచాయతీ కార్యదర్శి తదితర గ్రామ ప్రజలు సమస్యలను పరిశీలించారు. తాగునీటి ట్యాంకి 15 రోజులకు ఒక సారి శుభ్రత చేయాలని, తాగునీటిలో బ్లీచింగ్ పౌడర్ వేయాలని, అక్కడక్కడ పైపులైన్లు లీకేజీ అయిన వాటిని రిపేర్ చేయించాలన్నారు. వర్షాకాలంలో సీసీ రోడ్ల మీద పేరుకుపోయిన మట్టిని తొలగించాలని, రహదారి ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించాలన్నారు. కరెంటు స్తంభాలకు కరెంటు తీగలను సరి చేయాలని, సీసీ రోడ్లమీద వర్షపు నీళ్లు ఆగిన వాటి స్థానంలో సిమెంట్ కాంక్రీట్ వేయాలన్నారు. గ్రామంలో పైన ఉన్న కొత్త ప్లాట్ల ఏరియాలో నీళ్ల రావడం లేదని గేట్‌వాలు వేయాలన్నారు. ఉపాధి పనులు చేసే కూలీలకు వారం వారం డబ్బులు ఇవ్వాలన్నారు. గ్రామంలో ముఖ్యమైనది డ్రైనేజ్ కాలువ పూర్తి చేసి ఏదో ఒక రూట్లో మళ్ళించాలని దానిని పూర్తి చేయక పోతే ఆ కాలును మూయించాలని కోరారు. అదే విధంగా వ్యవసాయ పొలంలో మురుగునీరు పోయి పంటలు నాశనం అవుతున్నాయని, గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుభ్రత లోపించి విష జ్వరాలు వస్తున్నాయని, హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు గ్రామసభకు రాకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కావున హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది గ్రామ ప్రజలకు రోజూ అందుబాటులో ఉండాలని గ్రామంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. తదనంతరం గ్రామసభ ద్వారా సీపీఐ(ఎం) ప్రజల తరపున పైన పేర్కొన్న సమస్యలపై వినతిపత్రాన్ని పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. మీ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయకపోతే గ్రామంలో ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ క్రాంతి కుమార్, మాజీ సర్పంచ్ హరియ బొజ్జ, ఫీల్డ్ అసిస్టెంట్ కిషన్ నాయక్, చింతలపల్లి సుధాకర్, ఎత్తం శివ, శాంతమ్మ, గ్రామపంచాయతీ కార్మికులు బాలస్వామి, శివ, సత్యం, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

పండుగకు ఊరెళ్తున్నారా.. తస్మాత్ జాగ్రత్త : ఎస్పీ

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్



బతుకమ్మ, దసరా పండుగల దృష్ట్యా సెలవులకు సొంత ఊర్లకు వెళ్లే పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. దసరా పండుగ దృష్ట్యా నగరంలో చోరీలు జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టామని, ఈ విషయంలో ప్రజలు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఊర్లకు వెళ్లేవారు తమ ఇంట్లో నగదు, ఆభరణాలు, విలువైన వస్తువులను బ్యాంకు లాకర్ లో భద్రపరచుకోవాలి లేదా వెంట తీసుకెళ్లాలని, ఇంటి లోపల బయట లైట్స్ వేసి ఉంచి, న్యూస్ పేపరు ఇంటి ముందు లేకుండా చూసుకోవాలని, పక్కింటి వారితో ఫోన్ టచ్ లో ఉండాలని పలు సూచనలు చేశారు. ఇంటికి సొంతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మొబైల్ ఫోన్ ద్వారా ఎప్పటికప్పుడు వీక్షించే అవకాశం ఉంటుందని చెప్పారు.

బాజీపూర్‌కు బస్సు సౌకర్యం కల్పించాలి

- బీఎంపీ పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్



నవతెలంగాణ-తిమ్మాజిపేట

బాజీపూర్ కొడుపర్తి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని బీఎంపీ పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని గుమ్మకొండ, కోడుపర్తి, బాజీపూర్ గ్రామాలలో బహుజన్ ముక్తి పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా బాజీపూర్‌లో రచ్చకట్ట దగ్గర ఆయన సమస్యల గూర్చి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాజీపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేదని మూడున్నర కిలో మీటర్లు నడుచుకుంటూ వట్టెం గ్రామానికి వెళ్ళి బస్సు ఎక్కాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలో పోస్టాఫీసు లేక వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పింఛన్ కోసమని 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న వెలుగొండకు వెళ్లాల్సి వస్తుందన్నారు. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులు, ఆర్టీసీ డీఎం, ఎమ్మెల్యే గుర్తించి వెంటనే బస్సు ఏర్పాటు చేసి, పోస్టాఫీసు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎంపీ అసెంబ్లీ ఇంచార్జి నరిగె నరెందర్, భారత్ ముక్తి మోర్చా జిల్లా కన్వీనర్ కల్మూరి శేఖర్, ఓయూ లెక్చరర్ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆపద్బాంధవుడు అనిల్ రెడ్డి



నవతెలంగాణ-ఊరుకొండ

పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడుతున్న పేదల ఆపద్బాంధవుడు జకినాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. బుధవారం మండలంలోని జకినాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బూర్గువానికుంట తండాకు చెందిన వెంకటేష్(40) అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం కింద రూ.5వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బాదిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
గురువారం | అక్టోబర్ 03, 2024 | www.navatelangana.com



యాంటీ డ్రగ్స్ 2కే రన్

నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణంలోని క్రీడా మైదానంలో బుధవారం ఎన్సీసీ, ప్రభుత్వ బాలుర పాఠశాల ఆధ్వర్యంలో యాంటి డ్రగ్స్ 2కే రన్‌ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల జండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితాలు కోల్పోతారని వివరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, ముఖ్య నాయకులు, తెలుగు టీచర్ లక్ష్మణ్, మాజీ ప్రధానోపాధ్యాయులు రమేష్ శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి.. వెంటనే అరెస్టు చేయాలి



నవతెలంగాణ - మక్తల్

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం వడ్డేపల్లి పిల్డ్ అసిస్టెంట్ బండ్ల స్వామిపై దాడి చెసిన నిందితులపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు, తెలంగాణ ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ నారాయణపేట జిల్లా నాయ కులు మాధ్వార్ అసిస్టెంట్ కర్నే శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మరమ్మత్తులో వున్న బర్ల గాడ్డి కొత మిషన్‌ను స్వామి 17 వేలకు కొనుగోలు చేసి మూడు వేలు పెట్టి మరమ్మత్తు చెయించుకున్నందున ఇంకా రెండు వేలు చెల్లిస్తానని ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. ఒప్పందం ప్రకారం డబ్బులు చెల్లింపులో రెండు రోజులు ఆలస్యం కావడంతో స్వామి ఇంట్లో లేని సమయంలో ఇంట్లోకి వెళ్ళి స్వామి కూతురును పక్కకు తోసి మిషన్ వేసుకొని పోతుండగా దారిలో స్వామికి కనిపించడంతో అడ్డుకొని మిషన్ ఎందుకు తీసుకపోతున్నావని నిలదీసిన పాపానికి మిషన్ బెల్టుతో ముగ్గురు స్వామిపై విచక్షణ రహితంగా చితకబాదరన్నారు. బాధితుడు స్వామి రాయపోల్ పోలీసు లకు ఆదివారం ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు కేసు నమోదు చెయకుండా విచారణ పేరుతో నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. వెంటనే నిందితులు పై అట్రాసిటి కేసు, క్రిమినల్ కేసులు నమోదు చెయాలన్నారు. నిందితులకు కొంతమంది నాయకులు వత్తాసు పలకడం సిగ్గు చేటన్నారు.

సమగ్ర నివేదిక తెలపని గ్రామసభలు ఎందుకు..?

- సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్



నవతెలంగాణ-ఊట్కూర్

సమగ్ర నివేదిక లేకుండా గ్రామసభలు ఎలా నిర్వహిస్తారని ఇది సరైంది కాదని సామాజిక కార్యకర్త మహేష్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో బుధవారం ప్రత్యేక అధికారులు గ్రామసభ నిర్వహించగా సామాజిక కార్యకర్త మహేష్ గౌడ్ ప్రత్యేక అధికారులకు 16 ఫైనాన్స్‌కు సంబంధించి బిజ్వార్ గ్రామానికి ఎన్ని డబ్బులు విడుదల అయ్యాయని, దానిలో ఎంత ఖర్చు చేశారని, ఎంత మిగులుబాటు ఉందని అడుగగా ప్రత్యేక అధికారి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి శివ ప్రస్తుతం క్యాష్ బుక్ లేదు. వారం రోజుల తర్వాత సమాచారం ఇస్తామన్నారనిన్నారని ఆయన పేర్కొన్నారు. గ్రామసభ నిర్వహించేటప్పుడు గ్రామానికి సంబంధించిన సమగ్ర సమాచారం పూర్తిగా లేకుండా ఏదో నామమాత్రంగా గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఇది సరైనది కాదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

దసరా నవరాత్రి ఉత్సవాలు...



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణంలో వెలిసిన శ్రీ వాసవి కన్యాక పరీక్షలు దేవాలయంలో 19వ దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, స్థానిక తహసీల్దార్, పోలీసు శాఖ ఎస్సై, మున్సిపల్ చైర్ పర్సన్ మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఫైర్ స్టేషన్ మొదలగు డిపార్ట్‌మెంట్‌లకు నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. అలాగే నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యులు మాట్లాడుతూ వాసవి మాత ఆలయంలో గత 18సంవత్సరాల నుండి 19వ సంవత్సరం అంగరంగ వైభవంగా దసరా నవరాత్రి ఉత్సవాలు గురువారం నుంచి 12వ తేదీ వరకు జరుగుచున్నవి, కావున మక్తల్ పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



నవతెలంగాణ - నారాయణపేట

ప్రతిరోజు పట్టణాన్ని సుందరంగా ఉంచే పారిశుద్య కార్మికులకు పేట మున్సిపల్ కమిషనర్ సునీత బుధవారము పురపాలక సంఘ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుర కమిషనర్ సునీత మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శాలువా పూలమాలతో సన్మానించినట్లు తెలిపారు. పారిశుద్య కార్మికులు అనునిత్యం పట్టణాన్ని సుందరంగా ఉంచుతారన్నారు. ఈ కార్యక్రమంలో పుర సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

బ్లడ్ బ్యాంకు ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ కేంద్రంలోనీ ప్రభుత్వ ఆసపత్రిలో బ్లడ్ బ్యాంక్‌ను స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ఫార్మసీని తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో అన్ని రకాల మందులు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు చేసేందుకు కావాల్సిన సిబ్బందిని కూడా నియమించాలని ఉన్నత అధికారులను కోరారు. మక్తల్‌కు కేటాయించిన అంబులెన్స్‌ను జిల్లాకు పంపించడం జరిగింది. మక్తల్‌లో నేషనల్ హైవే రోడ్డు ఉన్నందున ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి కాబట్టి, తిరిగి ఆ వాహనాన్ని మక్తల్‌కు కేటాయించాలని ఉన్నతాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



- మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిడి శ్రీహరి

నవ తెలంగాణ-ఊట్కూర్

మహాత్మా గాంధీ జీవిత విషయాల నుండి మనం నేర్చుకున్న అంశాలను భావితరాలకు తెలియచేయాలని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని గాంధీ నగర్ వాసులు ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహ ఆవిష్కరణకు మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వాతంత్ర్య పోరాటంలో చేసిన కృషిని గుర్తు చేశారు. ఈ మధ్య కొంత మందికి గాంధీని చంపిన గాడ్సేనే గొప్పవాడిలా కనిపిస్తున్నారన్నారు. మహాత్మా గాంధీ చూపిన మార్గం ప్రతి ఒక్కరు అనుసరించాలన్నారు. తమ నుండి ఎదుటి వారికి తన వంతు సహాయం చేద్దాం ఎవరికి నష్టం చేయకూడదన్నారు. సాటి మనిషికి సహాయం చేసే విధంగా ఉండాలన్నారు. ప్రపంచ దేశాలు మహాత్మాగాంధీ చూపే మార్గంను అనుసరిస్తున్నారన్నారు. మనమంతా గాంధీ చూపిన మార్గంలో నడవాలని సూచించారు. మహానుభావులు చూపిన మార్గాలను తప్పకుండా అనుసరించాలన్నారు. వారు చేసిన త్యాగాలు యువతకు ఆదర్శంగా ఉండాలన్నారు మహాత్మాగాంధీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించడం చాలా సంతోషకరం మరవలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్‌కుమార్ రెడ్డి, బీకేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, ఊట్కూర్ మండల మాజీ జడ్పీటీసీలు అశోక్ గౌడ్, అరవింద్ కుమార్, మక్తల్ మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, స్థానిక సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, గాంధీనగర్ యువజన సంఘం సభ్యులు మహాత్మాగాంధీ విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అదేవిధంగా జాతీయ పితా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు మండల కేంద్రమైన ఊట్కూర్ లోని ప్రభుత్వ కార్యాలయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చింతా రవి మహాత్మాగాంధీ చిత్రపటాని పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ సత్యం అహింస మార్గంలో దేశాన్ని స్వసంత్రం తీసుకురావడం జరిగిందన విషయాన్ని గుర్తు చేశారు అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహాత్మా గాంధీ చిత్రపటాని పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో తపస్ అధ్యక్షుడు కృష్ణ ఆధ్వర్యంలో లాల్ బహదూర్ శాస్త్రి మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయా కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి భవాని, ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్, ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, నర్సింగ్ ఆఫీసర్ సౌందర్య, ఆరోగ్య కార్యకర్తలు గోవిందమ్మ, సుజాత, మహేశ్వరి, కవిత, శారద, ఆఫీస్ సబ్ ఆర్డీనేటర్ పాషా, తపస్ కార్యదర్శి గోపాల్, భాస్కర్, బన్నీ, పృథ్వీరాజ్, నర్సింలు, విశాల్, శ్రీదేవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ : మక్తల్ పట్టణం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం దగ్గర గాంధీ విగ్రహానికి సహకరించడం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు, ట్రేని కలెక్టర్ గరిమా నూరుల, ఆర్యవైశ్య నాయకులు, పూలమాల వేసి నివాళులు అరిపించారు. ట్రేని కలెక్టర్ మాట్లాడుతూ ఆశయ సాధనలో అందరూ నడుచు కోవాలని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... గాంధీ ఆశయ సాధనలో ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మనమందరం నడవాలని, శాంతి, అహింస, సత్యాగ్రహం ఎన్నో పోరాటాలు చేశాడని ఆయన అన్నారు. ఆర్యవైశ్య సభ్యులు మాట్లాడుతూ శాంతి, అహింస మార్గంలో గాంధీ ఎన్నో విజయాలను సాధించాడని, స్వతంత్ర ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించాడని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మనమందరము ఆయన ఆశయ సాధనలో నడవాలని కోరారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు మక్తల్ పట్టణ పురవీధుల గుండా సినిమా టాకీస్, గాంధీ చౌక్, ఆజాద్ నగర్, అంబేద్కర్ చౌక్ మీదు గా ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, జిల్లా క్రీడల శాఖ అధికారులు, పీడీలు, ఆర్య వైశ్య సంఘం,మహిళా సంఘం, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

నారాయణపేట : మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు.బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ లోని ప్రజావాణి హాలు లో ఆర్డీవో మధుమోహన్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు శాంతి, అహింస, సత్యాగ్రహం ఆయుధాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని అన్నారు. ఆర్డీవో మధుమోహన్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా జరిగిన క్విట్ ఇండియా, విదేశీ వస్త్రాల బహిష్కరణ తదితర ఉద్యమాలు ఒక్కరోజులో వచ్చినవి కావని, గాంధీజీ ప్రతి రోజూ నమ్మిన సిద్ధాంతం ప్రకారం నిరంతరాయంగా చేసిన కృషి ఫలితంగా ఉద్యమాలు సఫలీకృతం అయ్యాయని, ఒక్కరోజులో ఫలితం రాలేదన్నారు. మనమంతా గాంధేయ మార్గంలో ముందుకు వెళ్లి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. మహాత్ముడి ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఖలీల్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, డీపీఆర్ఓ ఎం ఏ రషీద్, వ్యసాయ అధికారి జాన్ సుధాకర్, కలెక్టరేట్ కార్యాలయ వివిధ శాఖల సిబ్బంది, వార్డెన్ మాసూద్, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ (డిపిఆర్ఓ) ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకా రులు గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా కళాకారులు పారిశుద్ధ్యం, పరిశుభ్రత,ఆరోగ్యం, ఆనందం, అనే అంశాలపై నారాయణ పేట మండల పరిధిలోని అప్పక్ పల్లి, షేర్నపల్లి గ్రామాలలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు ఆట,పాటల ద్వారా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత అంశాల గురించి గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించారు.మన చుట్టు పక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మన పరిశుభ్రత మనకు రక్ష అని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు రవిశంకర్, కిరణ్, నరసింహ, బాలయ్య లక్ష్మి, అరుణ, రాధా, జ్యోతి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

అలాగే జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లోని గాంధీ విగ్రహానికి సీనియర్ సివిల్ జడ్జి జి.శ్రీనివాస్ మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి జి.శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీలు స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుండి నడిపించడమే కాకుండా స్వాతంత్ర్య సమరయోధులందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చిన నాయకులు. దేశవ్యాప్తంగా జాతిపిత మహాత్మా గాంధీ పుట్టిన రోజైన అక్టోబర్ 2న గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకుంటామన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ భారతదేశ జాతిపిత, స్వాతంత్ర్య సమరయోధులు గాంధీ 2అక్టోబరు1869 జనవరి 30, 1948 వరకు జీవించాడని ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని ఇస్తారన్నారు. సత్యం, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. ఈ కార్యక్రమంలో హరి నారాయణ్ బట్టడ్, ప్రెసిడెంట్ రాఘవేందర్ రెడ్డి, మోహన్, శ్రీనివాస్ లాహోటి, సురేందర్ చారి, ఆత్మరం, సదానంద చారి, లయన్ రవి గౌడ్, రిటైర్ ఉద్యోగులు, పోలీస్ అధికారి ఏఎస్ఐ అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాల యంలో ఎస్పీ యోగేష్ గౌతమ్, పోలీస్ అధికారులు, సిబ్బం ది గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వ హించారు. ఎస్పీ మాట్లాడుతూ అక్టోబర్ 2న మనం జరుపుకునే గాంధీ జయంతిని ఐక్యరాజ్య సమితి ప్రకటన తర్వాత ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ అహింస దినంగా జరుపుకుంటారు. సత్యం, అహింస సత్యాగ్రహం అనే మూడు ఆయుధాలతో బ్రిటిష్ వారిపై పోరాటం చేసి దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన గొప్ప యోధుడు గాంధీజీ అని, నేటి యువతరం గాంధీజీ జీవన మార్గాన్ని అనుసరిం చాలని సూచించారు. దేశంలో అన్ని కులాలు అన్ని మతాల వారు కలిసి మెలిసి ఉండాలని సంకల్పించిన గొప్ప మానవ తావాది గాంధీజీ. అలాంటి గొప్ప నాయకుని ఆదర్శంగా తీసుకుని మనము ప్రజలకు సేవ చేయాలని, కష్టపడేతత్వం అలవర్చుకోవాలని తెలిపారు. పోలీసులు ప్రజలకు మంచి సేవలు అందించాలని, దైనందిన జీవితంలో ప్రతిరోజు కొంత సమయం వ్యాయామం తప్పకుండా చేయాలని అప్పుడే శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండి విధులు నిర్వర్తించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (డిఏఆర్) ఎండి.రియాజ్, ఆర్ఐ నరసింహ, ఎస్సైలు శివ శంకర్, సునిత, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అలాగే జిల్లా కేంద్రంలో పీఆర్టీయూ టీయస్ సంఘ పక్షాన మహాత్మాగాంధీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించి వారి సేవలను కొని యాడారు. ఈ సందర్భంగా వారు చూపిన దారిలో, వారు అందించిన లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సత్యం, ధర్మం, అహింస, త్యాగం, శీలం, నిస్వా ర్థం, దేశ సమగ్రత లక్షణాలను కలిగి ఉండి, విద్యార్థులను ఆ దిశగా తీర్చిదిద్ది, సమసమాజ నిర్మాణం కోసం పాటుపడు దామని ఉపాధ్యాయులను ఉద్దేశించి పేర్కొన్నారు.

కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకట్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యం.రఘువీర్, యం. జనార్ధన్, ఎ.సత్యనా రాయణ రెడ్డి, రమేష్, నర్సింహా రెడ్డి, భాస్కర్, సూర్య ప్రకాష్, విశ్వనాథ్, నరేష్ పాల్గొన్నారు.

అదేవిధంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ నరసింహారావు సగరి మాట్లాడుతూ మనలో స్ఫూర్తిని నింపి స్వతంత్రాన్ని సాధించి పెట్టిన మహనీయుడు గాంధీ అని శాంతి న్యాయం సమానత్వం అహింస సత్యం వంటి మానవతా విలువలు పెంపొందించేందుకు గాంధీ ఎంతో కృషి చేశారని మనం గాంధీ ఆశయాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.యశ్వంత్, పతాంజలి జిల్లా అధ్యక్షు లు సురేష్ కుమార్, బల్వీర్, వెంకటేష్, బాలాజీ, రఘు, బాలప్ప, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ : నేడు మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మక్తల్ మండలం పారేవుల పారేవుల గ్రామం పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ శాంతి, అహింస మార్గంలో పోరాడి దేశ ప్రజలకు స్వాతంత్ర్యం అందించిన జాతిపిత మహాత్మాగాంధీ అడుగుజాడల్లో మనం నడవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆశీ రెడ్డి మాజీ సర్పంచ్, రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మణివర్ధన్, నాగరాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : మరికల్ మండల కేంద్రంలో బుధవారము జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుక నిర్వహించారు.సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో బ్రిటిష్ పాలకులతో పోరాడి కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛ, సమానత్వం, స్వాతంత్ర్యం అందించిన గొప్ప మహనీయుడు భారత జాతిపిత మహాత్మా గాంధీ అని ఆర్యవైశ్య సంఘం నాయకులు వైడి గుప్తా అన్నారు. బుధవారం మహాత్మగాంధీ జయంతి సందర్భంగా మరికల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా గల గాంధీ విగ్రహానికి మరికల్ ఆర్యవైశ్య సంఘం, వ్యాపార సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కందుకూరు సత్యనారాయణ శెట్టి మాట్లాడుతూ గాంధీ దేశానికి సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కందూరు సత్యనారాయణ శెట్టి, వాణిజ్య సంఘం అధ్యక్షులు ఆనంద్ కుమార్, బాలస్వామి రిటైర్డ్ టీచర్ (కవి), పూరి రమేష్, పూరి రాజుశెట్టి, పి.శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెలగుంది వీరన్న, పట్టణ అధ్యక్షులు హరీష్, పి.నాగరాజు శెట్టి, మండల పరిధిలోని పలు గ్రామాలలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు పలు గ్రామాలలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

ఓబ్లాపూర్‌లో..

మండల పరిధిలోని ఓబ్లాపూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ భవనంలో జాతిపితా మహాత్మాగాంధీ చిత్ర పటాని పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి తోపాటు కాంగ్రెస్ నాయకులు స్థానిక మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్ వెంకటప్ప బీరప్ప శివ శంకర్ తిమ్మయ్య భీమ్రావు అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ పాల్గొన్నారు





గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న పలువురు నేతలలు, కార్యకర్తలు

















మరికల్‌ను ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చుకుందాం

- కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి
- పలు సమస్యలతో గ్రామసభ
- నారాయణపేట ఎమ్మెల్యే దుకాణాలకు నోటీసులు పంపియ్యాలని చెప్పినా నోటీసులు పంపలేదని రసభసగా మారిన గ్రామసభ



నవతెలంగాణ-మరికల్

మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ స్థలాలలో కొందరు నాయకులు అక్రమంగా నిర్మాణాలు చేసుకున్న దుకాణాలకు వెంటనే టెండర్ల ద్వారా కిరాయిలు వసూల్ చేయాలని మరికల్ గ్రామస్తులు, గ్రామ యువకులు గ్రామ సభలో అధికారులతో కొట్లాటకు దిగారు. బుధవారం మరికల్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను నిర్వహించారు.

గ్రామంలో పలు వీధుల్లో వీధిలైట్లు లేక వార్డు ప్రజలు ఇబ్బందులకు గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పలు వార్డు లలో దోమలతో ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజలు గ్రామసభలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. మరికల్ గ్రామంలోని రాయిచూర్ వెళ్లే రహదారిలో పాండయ్య శెట్టి రైస్ మిల్లు వద్ద ఉన్న మూడు బాటల రహదారిని కబ్జా చేసుకుని అట్టి రహదారిపై మూడంతస్తుల భవనం ఎలా నిర్మించారని గ్రామసభలో అధికారులను నిలదీశారు. ప్రతి గ్రామసభలో అన్ని శాఖల అధికారులు ఎందుకు రావడం లేదంటూ అఖిలపక్ష నాయకులు అధికారులను ప్రశ్నించారు.

గ్రామ సభకు రాని అధికారులకు నోటీసులు ఇవ్వాలంటూ గ్రామ ప్రజలు అధికారులను కోరారు. గత వారం రోజుల కిందట నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి చెప్పిన పనులు ఎందుకు చేయడం లేదంటూ అధికారులను గ్రామ ప్రజలు ప్రశ్నించారు.

వారం రోజుల్లోపు మరికల్ లో గ్రామపంచాయతీ స్థలాలలో నిర్మాణం చేసిన దుకాణాలపై టెండర్లు వేయాలన్నారు. లేనియెడల గ్రామపంచా యతీ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రామసభలను కూడా రద్దు చేస్తామని అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు.

గ్రామసభలో మరికల్ గ్రామ ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ బాలరాజు, మరికల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యాంసుం దర్ రెడ్డి, మరికల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరీష్ కుమార్, పి రామకృష్ణారెడ్డి, సత్తయ్య, మరికల్ గ్రామ మాజీ సర్పంచ్ గోవర్ధన్, మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, గొల్ల కృష్ణయ్య, రాజేష్ కుమార్, మంగలి వేణుగోపాల్, వెంకటేష్, పోగుల ఆంజనేయులు, హన్మిరెడ్డి, పి.రామకృష్ణ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

టెలీకాం శాఖ అడ్వైజర్ కమిటీ సభ్యుడిగా ఇస్మాయిల్



నవతెలంగాణ - అలంపూర్

రాష్ట్ర టెలికాం శాఖ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా అలంపూరు పట్టణానికి చెందిన ఎండీ ఇస్మాయిల్‌ను నియామకం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకం పై తాజా మాజీ జెడ్పీటీసీ శంషాద్ ఇస్మాయిల్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌కు, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవికి కృతజ్ఞతలు తెలిపారు.

బల్గెరలో స్వచ్ఛతా హీ సేవ



నవతెలంగాణ - గట్టు

మహాత్మగాంధీ జయంతి సందర్భంగా గట్టు ఎల్ టీ ఐ మైండ్ ట్రీ , భవిష్య భారత్ ఆధ్వర్యంలో మండలంలోని బల్గేర గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ 1,2 పరిధిలో పరిసరాలను శుభ్రం చేసి, డ్రైనేజీ ని చక్కగా తవ్వి శ్రమదానం చేశారు. అనంతరం హాండ్ వాష్ ప్రోగ్రాం నిర్వహించి తినే ముందు, బాత్రూం యూజ్ చేసిన తర్వాత హ్యాండ్ వాష్ ప్రాముఖ్యతపై వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాసు గోపాల్ , భవిష్య భారత్ డిప్యూటీ మేనేజర్ బాలరాజు రాజారాం భవిష్య భారత్ లైవ్లీహుడ్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, హరి క్రిష్ణ, ప్రాజెక్ట్ సపోర్ట్ ఆఫీసర్ ముని స్వామి, అంగన్వాడి టీచర్ శోభ ఆశా కార్యకర్తలు శకుంతులమ్మ ఆయాలు,గ్రామ పంచాయతీ సఫాయి కార్మికులు, భవిష్య భారత్ బల్గేర ప్రతాప్ వివిధ గ్రామాల కమ్యూనిటీ ఆర్గనైజర్లు, హలీమ్ పాషా ,లక్ష్మన్న, పరమేష్, వాల్మీకి నాయుడు, గ్రామ ప్రజలు బుగ్గన్న, నర్సింహులు, నర్సన్న,శీను, బజారీ తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి : ఐఎఫ్‌టీయూ



నవతెలంగాణ - ధరూర్

గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జమ్మిచేడు కార్తీక్ డిమాండ్ చేశారు. బుధవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో వర్కర్లు ఏర్పాటు చేసే సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో నంబర్ 60 ప్రకారం ప్రతినెల జీతాలు ఇవ్వాలని, కారోబార్స్ , బిల్ కలెక్టర్, స్వీపర్స్ , ఎలక్ట్రీషన్ , వాటర్ మెన్, డ్రైవర్స్ తదితరుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఎన్ని కల సందర్భంగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయా ల న్నారు. కార్మికులకు ప్రమాద బీమాగా రూ.10 లక్షలు చెల్లించాలన్నారు. జీవో నెంబర్ 51ను సవరించాలని, మల్టీపర్ప వర్కర్స్ విధానాన్ని రద్దు చేయా లన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ గ్రాట్యువిటీ చట్టాలు అమాలు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి ఎని గంటల పని దినాన్ని అమలు చేయా లని పండగ సెలవులు జాతీ అంతర్జాతీయ సెలవు దినాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారుల, రాజకీయ నాయకులు వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ గామ పంచాయతీ వర్కర్ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రరాములు, రంగన్న, నాగన్న , సవరన్న , హనుమంతు , శంకరన్న, ప్రకాశం, బిసన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాడుదాం

- తెలంగాణ ప్రజా ఫ్రంట్

రాష్ట్ర కమిటీ బాధ్యులు శంకర ప్రభాకర్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ ప్రజాఫ్రంట్ సంఘం ఏర్పడి నేటికీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఆవిర్భావ సదస్సును మేదా వులు ప్రజాస్వామికవాదులు రైతులు ప్రజలు విద్యార్థులు విజయవంతం చేయా లని రాష్ట్ర నాయకులు సంకర ప్రభాకర్ పిలుపునిచ్చారు. సంఘం ఏర్పడిన నాటి నుంచి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కీలక భూమిక పోషించి రాష్ట్రాన్ని స్వతంత్ర రాష్ట్రంగా సాధిం చడం, సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ప్రజలను సమస్యల వలయంలోకి నేట్టి ఇబ్బందులకు గురి చేసిందని, ప్రజాలు కోరుకున్న తెలంగాణ కాదని ఇది దొరల చేతుల్లో బంధింపబడ్డదని ప్రజాస్వామిక తెలంగాణకు పిలుపు నిచ్చారు . ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలను గాలికి వదిలీ ప్రజలను విధ్వంసం చేసే హైడ్రాలంటి పనులకు పూనుకుంటుందన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలో లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం 5 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు . ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ,గ్రామస్తులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

మాచర్లలో బతుకమ్మ పండుగ

నవతెలంగాణ - గట్టు



మండలంలోని మాచర్ల గ్రామంలోని పాండురంగ స్వామి ఆలయం వద్ద బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిల్లలు, పెద్దలు ఆటలు ,పాటలు, డాన్సులు, బొడ్డెమ్మలు వేసి అలరించారు. అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేశారు. మహిళలు, పిల్లలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

ఇటిక్యాల - నవతెలంగాణ

ఇటిక్యాల మండలం కోదండాపురు గ్రామం లో గత రెండు రోజుల క్రితం మాజీ ఎంపీటీసీ శేషన్న కుమారుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అడివి రాముడు మృతి చెందాడు. దీంతో జిల్లా గ్రంథాలయ నూతన చైర్మన్ నీలి శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి , బాధిత కుటుంబసభ్యులకు రూ.5000 లు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,ఉపాధ్యక్షుడు కొండేరు వెంకటేష్ యాదవ్, అల్లంపూర్ వ్యవసాయం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రుక్మానందరెడ్డి , భజారన్న పుల్లారెడ్డి, నారాయణ నాయుడు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్ర ప్రారంభం



నవతెలంగాణ - అలంపూర్

అలంపూర్ పట్టణంలోని జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయం నుంచి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అండ్ గాంధీ జ్ఞాన ప్రతిస్టాన్ ఆధ్వర్యంలో బుధవారం బాపుబాటలో సత్యశోధన పాద యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విశ్రాంత జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ శివార్చక విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ పాదయాత్ర ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వందరోజుల పాటు వేయి కిలోమీటర్ల మేర కొనసాగుతుందని తెలిపారు. జోగులాంబ ఆలయం నుంచి ప్రారంభమైన పాదయాత్ర జనవరి 12వ తారీకు 2025న ఉమామహేశ్వర దేవాలయం వరకు చేరుకొని ముగించడం జరుగుతుందని తెలిపారు. పాదయాత్రలో చేనేత వస్త్రాదరణను ప్రోత్సహించుట, మద్యం, మత్తుమందు వాడకంను నివారించుట, స్వదేశీ వైద్యం ఆయుర్వేదంను ఆదరించడం, సేంద్రియ వ్యవసాయమును అభివృద్ధి పరచుట వంటి తదితర అంశాలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణుడు, మాధవరెడ్డి, నాగేంద్రస్వామి, జగపతిరావు, భీమ్పల్లి శ్రీకాంత్, గున్న రాజేందర్ రెడ్డి, పి. బడేసాబ్, వెంకటరామయ్య శెట్టి, బికే.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ అడుగుజాడల్లో నడుద్దాం : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో పోరాడి భారతజాతికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద గల గాంధీజీ విగ్రహానికి, అలాగే రాజీవ్ మార్గ్ లో గల లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ "అహింస" సత్యాగ్రహ సిద్ధాంతాలతో భారత స్వాతంత్ర్యం కోసం శాంతి యుతమైన మార్గంలో పోరాడిన యోధుడని అన్నారు. సమానత్వం కోసం కృషి చేసారని, దేశ స్వాతంత్ర్య సాధనలో వారి పాత్ర కీలకమని గాంధీజీ సేవలను కొనియాడారు. మహాత్మా గాంధీ జీవితం, ఆలోచనలు అందరికీ స్ఫూర్తి దాయకమని, ప్రతి ఒక్కరూ అహింస, సత్యం, ప్రేమ మార్గంలో గాంధీజీ అడుగుజాడలలో ఆయన ఆశయాలకు అనుగుణంగా నడవాలని పిలుపునిచ్చారు. అలాగే కలెక్టర్ కార్యా లయం, జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గాం ధీ జయంతి కార్యక్ర మాలలో కలెక్టర్ పాల్గొని గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామచందర్, జిల్లా పరిషత్ సీఈఓ కాంతమ్మ, ఏ.ఓ. వీరభద్రప్ప, తహసీల్దార్ మల్లికార్జున్, జిల్లాఅధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

జాతిపితకు ఘన నివాళి

జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతిపిత, స్వాతంత్ర్య సమర యోధుడు భారత దేశ రెండవ ప్రధాని లాల్ బహాదూర్ శాస్త్రి 120వ జయంతిలను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు చిత్ర పటాలకు పూలమాల తో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతీపిత మహాత్మాగాంధీ తన సిద్ధాంతాలైన సత్యం ,అహింస తో దేనినైనా సాధించవచ్చు అని నమ్మిన వ్యక్తి అని, సత్యాన్ని, అహింసను పాటించడం లో ప్రపంచ మానవాళికి అదర్శంగా నిలిచారని అన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటం లో అతివాదులను, మిత వాదులను ఏకతాటిపైకి తీసుకువచ్చి భారత స్వాతంత్ర్య పోరాటం లో విజయం సాధించారని , సమాజం లో జరిగే రుగ్మతలకు వెంటనే స్పందించేవారని, తను నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసే వారని అన్నారు. సహాయ నిరాకరణ ఉద్యమం, విదేశీ వస్త్ర బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం లాంటి ఉద్యమాలను అహింస మార్గం లో నడిపించారని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని నమ్మిన వ్యక్తి అని, మద్యం, మాదకద్రవ్యాలు లేని భారతాన్ని చూడాలని కలలుగన్నారని , ఆడవారు అర్ధరాత్రి ఒంటరిగా స్వేచ్ఛగా తిరిగెంత స్వాతంత్రం కావాలని ఆశించారని ఆయన ఆశయాలని సాధించే దిశలో మన మందరం శ్రమించాలని అన్నారు. జై జవాన్.. జై కిసాన్ అంటూ నినాదానిచ్చి దేశానికి సైనికుల, రైతుల గొప్పదనాన్ని తెలియజేసిన వ్యక్తి లాల్ బహుదూర్ శాస్త్రి అని, భారత రెండవ ప్రధానిగా చక్కటి పారదర్శకమైన పాలన అందించారన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ ఇన్‌చార్జి సీఐ నాగేశ్వర్ రెడ్డి, ఆర్ ఐ లు వెంకటేష్, హరీఫ్, ఎస్బీ, ఐటీ సిబ్బంది, సాయుధ దళ , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీజీ సెంటర్‌లో..

స్థానిక నది అగ్రహారం పీజీ సెంటర్ గద్వాలలో మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. చవ్వా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ అహింస, సత్యాగ్రహం అనే ఆయు ధాలతో పోరాడి బ్రిటిష్ పాలకుల చెర నుంచి భరత మాతకు విముక్తి కల్గించారని అన్నారు. గాంధీజీ అడుగు జాడల్లో విద్యార్థులు నడవాలని, సొంత లాభం కొంత మానుకొని రాష్ట్రం కోసం, దేశం కోసం పనిచే యాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో అధ్యాప కులు డాక్టర్ గోపీ నాథ్ రాథోడ్, గణేష్ , మహమ్మద్ రఫీ, ఆంజనేయులు ,అధ్యాపకేతరులు రాజేష్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకులకు సన్మానం..

గద్వాల జిల్లాలో వివిధ రంగాలలో సమాజానికి ఉత్తమ సేవలు అందించినందుకు గాంధీ జయంతి సందర్భంగా నలుగురు కార్మికులను కలెక్టర్ బీ.ఎం.సంతోష్ కలెక్టర్ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ స్వీపర్ సైదమ్మ, మున్సి పాలిటీ కామాటి హరిప్రసాద్ , ఆశా వర్కర్ అర్బన్ హెల్త్ సెంటర్ శ్రీదేవి, రిచ్ వర్కర్ లక్ష్మీదేవి, బాలల రక్షణ భవనం గద్వాల (ఈమె బాలల హక్కుల రక్షణ, చైల్డ్ లేబర్ బాల్యవివాహాల నిర్మూలకు) ఎంతగానో కృషి చేసినట్లు తెలిపారు.

ప్రపంచ స్ఫూర్తి ప్రదాతలు

మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి..

పట్టణంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ సమితి నాయకులతో కలసి వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారతదేశ స్వాతంత్ర్య పోరా టంలో ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. 1965లో ఇండో-పాకిస్తాన్ యుద్ధం సమయంలో దేశాన్ని నడిపించి, గెలిపించిన ధీరుడు లాల్ బహుదూర్ శాస్త్రి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హ క్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, కార్తీక్,నాగరాజు, ధరూర్ మండల అధ్య క్షుడు నెట్టెంపాడు గోవింద్, మల్దకల్ మండల కార్యదర్శి తి మ్మప్ప, గోపాల్, నాయకులు అంజనేయులు పాల్గొన్నారు.

ఇటిక్యాల - నవతెలంగాణ

ఎర్రవల్లి మండలంలోని కోదండాపురంలో గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వాతంత్ర్యం కోసం సత్యాగ్రహం, ఖిలాఫత్ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, ఇంకా దండి మార్చ్ వంటి అనేక ముఖ్యమైన ఉద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి బజారన్న, యువ రాజు, ధర్మవరం నారాయణ నాయుడు , అంగన్ వాడీలు పాల్గొన్నారు.

10వ బెటాలియన్‌లో ..

జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని ఘనంగా నిర్వహించారు. అడిషనల్ కమాండెంట్ కే సుబ్రమణ్యం ఆధ్వర్యంలో బెటాలియన్ మెన్ అండ్ ఆఫీసర్స్ భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులైన గాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రీ చిత్రపటాలకి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ భారతీయ సంస్కృతి పట్ల ఎనలేని ప్రేమ అని, అందుకే చదువు కోసం, ఉద్యోగం కోసం విదేశాలకు వెళ్ళిన ఏనాడు కూడా మన సంస్కృతి సాంప్రదాయాలను విడిచిపెట్టకుండా బలంగా నమ్మి చివరి వరకు పాటించారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అడిషనల్ కామాండెంట్. శ్రీ కె సుబ్రమణ్యం , ఆర్ ఐ లు రాజారావు , ఆర్పి సింగ్, గోపాల్ , వెంకటేశ్వర్లు , రాజేష్ , ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చౌక్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక మంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మనసాని నాగరాజు , బాదం శ్రీనివాసులు, నరహరి వెంకటేష్, సూరి బాబు నరేందర్ నరసింహయ్య కాంగ్రెస్ పార్టీ నాయ కులు మాజీ ఎంపీపీ సౌరమ్మ గోవిందు మాజీ ఎంపీటీసీ రాముడు, నర్సింలు, గోవిందు , బీజేపీ నాయకులు పాల్వాయి రాముడు నరేష్ వెంకటేష్, తిరుపతిరెడ్డి దరిసెల్లి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలో మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జి వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూల మాలవేసి ఇవాళులర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మునిస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగనాథ , అంపన్న , సాకలి తిక్కయ్య , బుడ రామన్‌గౌడ్ , వై హనుమంతు, గద్వాల్ వీరేష్ , పరమేష్ , ప్రభుదాసు, భాస్కర్, అంగన్వాడీ టీచర్లు , బండారి ప్రకాష్ పాల్గొన్నారు.

చెత్తబుట్టల పంపిణీ..

గాంధీ జయంతిని పురస్కరించుకొని భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గట్టు మండలంలో ఎంపిక చేసుకున్న 11 గ్రామపంచాయతీలకు ఎంపీడీవో చెన్నయ్య చేతుల మీదుగా ఆలూరు గ్రామంలో చెత్తబుట్టీలు పంపిణీ చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ సూచించారు. కార్యక్రమంలో నర్సింహులు, ఫార్మసిస్ట్ అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ సునీల్ , ఎంఎంయూ ఆపరేటర్ గోవిందు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధరూర్

మండలంలోని ఓబులోనిపల్లి గ్రామంలో గ్రామ కార్యదర్శి వసంత్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి వ మహాత్మా గాంధీ పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జాతిపిత మహాత్మా గాంధీని నేటి యువత నేటి యువతరం స్ఫూర్తి తీసుకోవాలని అన్నారు. గాంధీజీ ఆశయాలు కొనసాగిద్దామని, ప్రతి ఒక్కరూ ఆయన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అసెంబ్లీ అభ్యర్థి సురేష్, మహేష్, నర్సిం హులు, కుంటెన్న, బువ్వన్న, ఆశా వర్కర్, తిమ్మప్ప, యువ కులు పాల్గొన్నారు.













ఘనంగా కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు మారెన్న కేవీపీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవీపీఎస్ 1998 అక్టోబర్ 2వ తేదీన ఏర్పడిందని నాటినుంచి రాష్ట్రంలో దళితుల సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తోందని, దళితుల కు స్మశాన వాటికల కొరకు జీవోలు, సాధించిందని, రెవెన్యూ పోలీస్ అధికారులు కలిసి గ్రామాలలో అంటరానితనానికి వ్యతిరేకంగా పౌర హక్కుల దినం జరిపే విధంగా పోరాడి సాధించిందని గుర్తుచేశారు. జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం భూ సమస్యలు, వివక్ష తదితర అంశాలపై పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మారెన్నతో పాటు జిల్లా నాయకులు కర్రెప్ప, బద్రి, భీమన్న, హనుమంతు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్

కేవీపీఎస్ రాష్ట్రశాఖ పిలుపు మేరకు.. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడు సవరన్న ఆధ్వర్యంలో జెండా విష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సవరన్న మాట్లాడుతూ కేవీపీఎస్ ఆవిర్భవించి నేటికి 26 వసంతాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ మండల జిల్లా కేంద్రాలలో అక్టోబర్ 2 నుంచి 5 వరకు కేవీపీఎస్ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జాన్ వెస్లీ టీ స్కైలాబ్ బాబులు ఒక ప్రకటన విడుదల చేశారని తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ ఏర్పాటు కోసం దశలవారి పోరాటాలు నిర్వహించి జస్టిస్ పుల్లయ్య కమిషన్ సాధించిన ఘన చరిత్ర కేవీపీఎస్‌కు దక్కిందన్నారు . 2004 నుంచి 2013 వరకు దాదాపు 10 ఏండ్లు దళిత గిరిజనుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని చట్టం చేయాలని కేవీపీఎస్ అనేక సంఘాలను కలుపుకొని పోరాడి 2013లో ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం సాధించిందన్నారు. రాష్ట్రంలో దళితుల పైన జరిగిన దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రాజీలేని ఉద్యమాలు నిర్వహించి బాధితులకు బాసటగా నిలబడిందన్నారు.కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలని, పరువు హత్యలను అరికట్టాలని ఉద్యమాలు నిర్వహించిందన్నారు. చర్మకారుల, డప్పు కళాకారుల సమస్యల సాధన కోసం ఉద్యమించిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్ల దాటుతున్న నేటికీ గ్రామాల్లో, పట్టణాల్లో కుల వివక్ష విలయ తాండమవుతుందని, అరికట్టాల్సినపోలీసులు, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ఇంకా దళితులపై దాడులు కొనసాగుతున్నాయని విమర్శించారు.

నవ తెలంగాణ- అలంపూర్

ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలనే కేవీపీఎస్ లక్ష్యమని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజు అన్నారు. బుధవారం కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అలంపూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట సంఘం జెండాను కేవీపీఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి ఎగురవేశారు.

ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2న కేవీపీఎస్ ఆవిర్భవించిందన్నారు. గత 26 ఏళ్ల కాలంలో దళితుల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించిందని గుర్తు చేశారు. నేటికీ గ్రామాలలో అంటరానితనం, కుల వివక్ష రూపాలు కొనసా గుతున్నాయని, రెవెన్యూ అధికారులు 1955 పౌరహక్కుల చట్టం ప్రకారం గ్రామా లను సందర్శించడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి నాగరాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆశన్న, మౌలాలీ, మద్దిలేటి, మునిస్వామి, రాము, భాష లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు

కేవీపీఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు మారన్న ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేవీపీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2 వ ఆత్మగౌరవం సమానత్వం నిర్మూలన లక్ష్యాలసాధన కోసం కుల వివక్ష వ్యతిరేకంగా ఒక చారిత్రాత్మక సంఘంగా ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలోని కేవీపీఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు , మండల కార్యదర్శి కర్రెప్ప , సంయుక్త కార్యదర్శి బద్రి , శంకరన్న , ఆలూరు జయన్న తదితరులు పాల్గొన్నారు.





